# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

ISO 9001:2015 Certified Service Organization　　రిజిస్టర్డ్ నెం.113/2024

# వార్తా వాహిని

2025　　ఏప్రియల్ నెల కాపీ

నెలవారీ పత్రిక

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఆఫీసు నందు

## అంతర్జాతీయ కార్యవర్గ పదవీ బాధ్యత స్వీకరణ







## అంతర్జాతీయ అధ్యక్షుల వారి పెళ్ళిరోజు వేడుకలు

లోపలి పేజిల్లో...

## అన్ని జిల్లాలలో మజ్జిగ చలివేంద్రాలు ఏర్పాటు

VASAVI JAGRUTI INTERNATIONAL


వాసవి జాగృతి ఇంటర్నేషనల్

17-175, ఇంద్రప్రస్థ, ఏలూరు.

సంప్రదించవలసిన ఫోన్ నెం : 9281044599, 9281144599








VASAVI JAGRUTI INTERNATIONAL

Regd no.113/2024

# శ్రీ వాసవీ ప్రార్థనా గీతం

ఓ జగజ్జననీ, శ్రీ వాసవీ, హే విశ్వరూపిణీ, కరుణ వాహినీ,
ఓ కరుణ వాహినీ
జయ జయ జయహే వాసవీ, జయహో జయ వాసవీ
జయ గీతిక పాడుతూ, జన జాగృతి చేయనీ... ॥ ఓ జగజ్జననీ ॥
సమైక్యతే బంధంగా, సేవే పరమావధిగా, సుఖ, శాంతులు ఇలలో
కలకాలం విలసిల్లగా... మానవతా, సహకారం, దాతృత్వం,
చేయూతలు నరనరాన ప్రవహించి... జగతి ప్రగతి వికసించగా
నీవే ఆలంబనగా, నీ నామమే స్ఫూర్తిగా, శంఖమూది
ప్రపంచ జాగృతి స్వరమే పలికించగా...
ఓ జగజ్జననీ శ్రీ వాసవీ, హే విశ్వరూపిణీ, కరుణ వాహినీ,
ఓ కరుణ వాహినీ
జయ జయ జయహే వాసవీ, జయహో జయ వాసవీ
జయ గీతిక పాడుతూ, జన జాగృతి చేయనీ...*

రచన : "కవిరత్న" డా॥చింతల శ్రీనివాస్ **



# VASAVI JAGRUTI INTERNATIONAL

Regd no.113/2024

## ప్రతిజ్ఞ

విశ్వమాత శ్రీ వాసవి అమ్మవారి బిడ్డలమైన మేము నిస్వార్ధ చింతనతో, నిష్పక్షపాతంగా సమాజ శ్రేయస్సుకై కృషి చేస్తూ కులాలతో, మతాలతో, ప్రాంతాలతో, వర్గాలతో సంబంధం లేకుండా అందరికీ సేవలు అందిస్తూ స్నేహ, సేవ భావాలను పెంపొందిస్తూ ఉత్తమ నాయకులుగా ఆదర్శంగా నిలుస్తామని ఆర్యవైశ్య జాతి ఐక్యతా విలువలను జాగ్రుత పరుస్తూ నా కుటుంబంతో కలిసి సానుకూల భావాలతో కృషి చేస్తానని నా మనస్సాక్షిగా ప్రతిజ్ఞ చేయుచున్నాను.

జైవాసవి...

రచన : An.నారాయణం తులసి స్వప్న

### వాసవి గాయిత్రి మంత్రం

ఓం వాసవాంబాయ విద్మహే:
కుసుమ పుత్రైశ్చ ధీమహి:
తన్నో వాసవి ప్రచోదయాత్

### వాసవి మూల మంత్రం

ఓమ్ హ్రీమ్ శ్రీమ్ క్లీమ్ ఐమ్ గ్లామ్
వమ్ వాసవి కన్యకే మహ్యాం
సర్వ సౌభాగ్యం వాసవి దేవ్యై నమ:

# VJI CHARTER GOVERNORS



**District V001J**
An. Alamuri Amarnadh



**Guntur District**
An. Ranga Ratnasri



**Anakapalli District**
An.Sreenadhu Venkata Madhava



**West Godavari District**
An. Srikakulapu Kali Krishna



**Visakhapatnam District**
An. Badam N.V.Kamala Sri



**East Godavari District**
An.Nagumalli Rajarao



**Kurnool District**
An. B. Shyam Sundar Gupta



**Prakasam District**
An. Sadu V. Praveen Kumar



**Chitoor District**
An. Grandhe Kanakaraj Manohar

## Calendar Of Events 2025-2026

# Vasavi Jagruti International

An ISO 9001:2015 Certified Service Organisation    Reg No: 113/2024

## CALENDAR OF EVENTS 2025-2026

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | April 1st 2025 | - | Tuesday | - | Summer Water Camps |
| 2. | April 23rd 2025 | - | Wednesday | - | INP Marriage Day |
| 3. | May 7th 2025 | - | Wednesday | - | Ammavari Jayanthi |
| 4. | June 21st 2025 | - | Saturday | - | Yoga Day |
| 5. | July 14th 2025 | - | Monday | - | Business Day |
| 6. | August 3rd 2025 | - | 1st Sunday | - | Friendship Day |
| 7. | August 15th 2025 | - | Friday | - | Independence Day |
| 8. | September 5th 2025 | - | Friday | - | Teacher's Day |
| 9. | October 2nd 2025 | - | Thursday | - | Gandhiji Jayanthi |
| 10. | November 22nd 2025 | - | Saturday | - | Founder's Birthday |
| 11. | December 15th 2025 | - | Wednesday | - | Potti SriramuluVardhanti |
| 12. | December 21st 2025 | - | 3rd Sunday | - | Sports Meet |
| 13. | January 4th 2026 | - | Sunday | - | Rangoli Competition |
| 14. | January 20th 2026 | - | Tuesday | - | Atmarpana Dinotsavam |
| 15. | January 26th 2026 | - | Monday | - | Republic Day |
| 16. | January 30th 2026 | - | Friday | - | Gandhiji Vardhanti |
| 17. | February 15th 2026 | - | Sunday | - | Maha Sivaratri |
| 18. | March 8th 2026 | - | Sunday | - | Women's Day |
| 19. | March 16th 2026 | - | Monday | - | Potti SriramuluJayanthi |
| 20. | March 19th 2026 | - | Thursday | - | Ugadi -VJI Formation Day |

## VJI COACHES



An. Potta Swapna



An. Thanguturu Sruthi



An. Narayanam Thulasi Swapna



An. Ranga Ratnasri



An. Nadella Sreenivasulu



An. Grandhi G.Praveen



An. Annavarapu Sanchitha

# VJI TRAINERS



An. N. R.C.S Nageswara Rao



An. Vutukuri Kiran Kumar



An.Nulu Mohankumar



An.S. Venkata Praveenkumar



An. Gudiguntla Revathi



An. Ranga Chandrasekhar



An.Kaleplli Gouri Shankar



An. Kolla Santhi



An. Dr.Pindukuru Vasavi Devi



An.Gunda Naga Supraja



An. Donthu Naresh

## పలు జిల్లాలో చలివేంద్రం సేవా కార్యక్రమం

### జై వాసవి జై జాగృతి

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అంతర్జాతీయ అధ్యక్షులు వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి ఆదేశాల మేరకు వేసవి కాలంలో ఏప్రిల్ 1వ తారీకు నుంచి పలు జిల్లాలో చలివేంద్రాలు మజ్జిగ పంపిణీ అన్ని క్లబ్ లు ప్రారంభించాయి.






వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ మజ్జిగ పంపిణీ





వాసవి జాగృతి క్లబ్ మార్కాపురం వారి చలివేంద్రం కార్యక్రమం








వాసవి జాగృతి క్లబ్ VJF భీమవరం

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్





వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి విజయవాడ





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ






వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మి విజయవాడ





వాసవి జాగృతి క్లబ్ గర్తపురి





వాసవి జాగృతి క్లబ్ వారాహి దర్శి





వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్య లక్ష్మి విజయవాడ






వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు








వాసవి జాగృతి క్లబ్ జంగారెడ్డిగూడెం

## వాసవి జాగృతి క్లబ్ నవనంది వారు విద్యార్థినికి స్కాలర్షిప్ అందజేశారు

వాసవి జాగృతి క్లబ్ నవనంది వారి ఆధ్వర్యంలో ఒక ఆర్యవైశ్య విద్యార్థినికి విద్య కోసం స్కాలర్షిప్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ బింగుమళ్ల శ్యామ్ సుందర్ గుప్తా, కాబినెట్ సెక్రెటరీ మల్లిపెద్ధి నాగరాజు, నవనంది క్లబ్ ఆధ్యక్షులు ఆర్యన్ కూరాకు శ్రీనివాస దత్తాత్రేయ, పొట్టిశ్రీరాములు అధ్యక్షుడు ఆర్యన్ తాళ్లూరు జనార్ధన్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





ఈ కార్యక్రమంలో విద్యార్థినికి 22 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా నంద్యాల ట్రాఫిక్ CI మల్లికార్జున గుప్తా గారి చేతుల మీదగా అందజేశారు.

## వాసవి జాగృతి క్లబ్ నవనంది వారి చలివేంద్రం కార్యక్రమం

వాసవి జాగృతి క్లబ్ నవనంది వారు అక్షయ తృతీయ సందర్భంగా డిప్యూటీ గవర్నర్ ఆర్యన్ బొగ్గరపు పుష్పలత గారి సహకారంతో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కర్నూలు జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్తా, కాబినెట్ సెక్రెటరీ ఆర్యన్ మల్లిపెద్ధి నాగరాజు, నవనంది క్లబ్ ఆధ్యక్షులు ఆర్యన్ కూరకు శ్రీనివాస దత్తాత్రేయ క్లబ్ ఆధ్యక్షుడు జనార్ధన్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.







# శ్రీరామనవమి

శ్రీరామచంద్రమూర్తి జన్మించిన రోజుగా మనం శ్రీరామనవమి పండుగ జరుపుకుంటున్నాము. సీతారాముల కళ్యాణం శ్రీరాముడు రావణుని వధించి దిగ్విజయంగా అయోధ్యకు తిరిగి వచ్చిన రోజు కూడా ఈ రోజే. మరునాడు అనగా నవమి తరువాత దశమి రోజున శ్రీరామ పట్టాభిషేకం జరిగినది. ఇది ప్రతి హిందువులకు మరపురాని సంతోషమైన రోజు. ఈ రోజున తన శక్తి కొలది ప్రతివారు సీతారామ, భరత, శత్రుఘ్నల విగ్రహాలను కానీ, శ్రీరామ పట్టాభిషేక పటమును గాని పెట్టి పూజ చేయాలి.



**పూజా విధానము :**

పూజా మందిరంలో గాని, పీఠం పైన గాని కడిగి పసుపు రాసిన పీట వేసి దానిపై కుంకుమతో అలంకరించాలి. పీఠమధ్యన చందనంతో అష్టాదళ పద్మమును వ్రాయాలి. దానిపై నూతన వస్త్రమును పరచాలి. నూతన వస్త్రము పై బియ్యం పోసి అర అంగుళం మందంతో నలు చదరంగా ఏర్పాటు చేయాలి. పీట మధ్యలో కలశం ఏర్పాటు చేయాలి.

కలసము గంధ పుష్పాక్షతలతో పూజించి దాని చుట్టూ అష్ఠదిక్పాలకులను, నవగ్రహములను, అధిదేవతా, ప్రత్యధిదేవతా సహితముగా ఆవాహన చేసి మండపారాధన చేయవలెను.

పూజ మండపమునకు నాలుగు ప్రక్కల అరటి పిలకలు, లేత చెరుకు గడలు కట్టి పూలతోను,



మామిడాకులతోను అలంకరించాలి. పూజ జరిగే పందిరికి స్తంభాలు, కొబ్బరి ఆకులు, అరటిబోదెలు కట్టి, మామిడి తోరణాలతో అలంకరించవలెను. తర్వాత పురుషసూక్త సహితముగా శ్రీరామచంద్రమూర్తిని పరివార సమేతంగా పూజ చేయాలి. రామష్టోత్తరము, సీతాష్టోత్తరము, ఆంజనేయాష్టోత్తరము, చదువుతూ తులసి, మారేడు, తమలపాకులతో పూజించాలి. తులసితో రామచంద్రుని, మారేడు దళ ములతో సీతాదేవిని తమలపాకులతో ఆంజనేయుని పూజించి, శ్రీ సూక్త పురుష సూక్తమూలూ,విష్ణుసహస్ర నామము పఠించవలెను.

**నైవేద్యం :** చెక్కరపొంగలి,మామిడిపండ్లు, చెరుకు ముక్కలూ, పానకము,వడపప్పుతో నైవేద్యమిచ్చి కర్పూర హారతి నీయవలెను. ఈ విధంగా అతి వైభవంగా శ్రీరామనవమి జరుపుకోనవలెను.

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని పలు జిల్లాలో శ్రీ రామనవమి శోభయాత్ర వేడుకలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో వాసవి జాగృతి క్లబ్ గర్తపురి వారు శ్రీ రామనవమి సందర్భంగా గుంటూరు లో శ్రీ రాముని శోభా యాత్ర అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి జాగృతి క్లబ్ గర్తపురి వారు మరియు జిల్లా గవర్నర్ ఆర్యన్ రంగా రత్నశ్రీ మరియు క్లబ్ సభ్యులు పాల్గొని బాటశారులకు మజ్జిగ పంపిణీ చేశారు.








వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి విజయవాడ వారు శ్రీ రామనవమి సందర్భంగా గోసేవా మరియు పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా V001J చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమర్నాధ్, ఫస్ట్ లేడి వాణి గారు విచ్చేసి భక్తులకు ప్రసాద వితరణ చేశారు.





వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారు శ్రీ రామనవమి సందర్భంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ICC ఆఫీసర్ ఆర్యన్ సూరే చెంచయ్య ,ఆర్యన్ బాదం వెంకటేశ్వర్లు మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారు శ్రీ రామనవమి సందర్భంగా దేవాలయం లో  పూజ కార్యక్రమం నిర్వహించి భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఆధ్యక్షురాలు రాధ, కార్యదర్శి ఆర్యన్ మాలతి  మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారు శ్రీరామనవమి సందర్భంగా డిస్ట్రిక్ట్ V001J చార్టర్ గవర్నర్ ఆర్యన్ అలమూరి అమర్నాధ్ చేతుల మీదగా పానకం పంపిణీ చేశారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మి విజయవాడ వారు శ్రీరామనవమి సందర్భంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం భక్తులకు పానకం పంపిణీ చేశారు.




వాసవి జాగృతి క్లబ్ అమలాపురం వారు శ్రీరామనవమి సందర్భంగా పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ICC ఆఫీసర్ ఆర్యన్ నంబూరి నరేష్,క్లబ్ ఆధ్యక్షులు మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




వాసవి జాగృతి క్లబ్ వారాహి దర్శి  వారు శ్రీరామనవమి సందర్భంగా పూజలు నిర్వహించి అనంతరం పానకం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఆధ్యక్షులు ఆర్యన్ లక్ష్మి సుచరిత మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





## CLUB SUPPLIES













































Fridge Magnet
&Paper weight

### వివరాలు కావలసిన వారు సంప్రదించగలరు:

**Vasavi Jagruti International**, 17-175, Indraprastha Shantigram, Vatluru, Eluru-534007

Mobile:9281144599,9281044599

## STATUES



















విగ్రహాలు కావలసిన వారు సంప్రదించగలరు:

**Vasavi Jagruti International**, 17-175, Indraprastha Shantigram, Vatluru, Eluru-534007

Mobile:9281144599,9281044599

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి చార్జి టేకింగ్ కార్యక్రమం

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని అంగరంగా వైభవంగా జరిగిన జయభేరి ఐకాన్ 2025 లో ప్రమాణస్వీకారం చేసిన ఇంటర్నేషనల్ కాబినెట్ టీమ్ వారు ఏప్రిల్ 7వ తారీకు 2025 సంవత్సరం ఉదయం 9:59 నిమిషాలకు వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఏలూరు ఆఫీసు నందు అధికారికంగా VJI వారి జెండా ఆవిష్కరించి అమ్మవారి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.









ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ గా గోల్డెన్ * VJF ఆర్యన్ నాగసూరి మురళీమోహన్ రావు,ఇంటర్నేషనల్ సెక్రెటరీ గా ఆర్యన్ VJF నాదేళ్ల శ్రీనివాసులు, ఇంటర్నేషనల్ ట్రేజరర్ గా 4*VJF Dr. సుంకు చంద్రశేఖర్ గుప్తా పదవి భాద్యతలు స్వీకరించారు.







ఈ కార్యక్రమంలో భాగంగా మొట్ట మొదటిగా An. అప్పన వెంకట సత్య సాయిబాబు కాబినెట్ సెక్రెటరీ సిల్వర్*VJF-10000 Rs, 4*VJF An. Dr. సుంకు చంద్రశేఖర్ గుప్తా ఇంటర్నేషనల్ ట్రేజరర్ – 8000 Rs, 3*VJF An. టంగుటూరు నాగలక్ష్మి చార్టర్ ప్రెసిడెంట్ -6000 Rs, 2* VJF An. దార శ్రీనివాసు చార్టర్ ప్రెసిడెంట్ -4000 Rs, మరియు శాశ్వత సభ్యత్వాలు -7 అందించటం జరిగింది.













## వాసవి జాగృతి క్లబ్ నటరాజ్ విశాఖపట్నం వారి సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో వాసవి జాగృతి క్లబ్ నటరాజ్ విశాఖపట్నం వారు వివిధ సేవా కార్యక్రమాలు చేశారు. ఈ సేవా కార్యక్రమంలో భాగంగా క్లబ్ అధ్యక్షులు ఆర్యన్  గరుడ కృష్ణ గారు మొదటి సేవా కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ లోని విధ్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ గవర్నర్ ఆర్యన్ సాంబమూర్తి, ఆర్యన్ రామరావు మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.






## అన్నదాన కార్యక్రమం మరియు బ్లడ్ డొనేషన్

వాసవి జాగృతి క్లబ్ నటరాజ్ విశాఖపట్నం క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ గరుడ కృష్ణ గారు 10-04-2025 తారీకు న పట్టణ వసతి గృహము నందు అన్నదాన కార్యక్రమం మరియు కళాకారుల దినోత్సవం సందర్భంగా బ్లడ్ డొనేషన్ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





## వాసవి జాగృతి క్లబ్ VJF భీమవరం వారి జోన్ ఛైర్మన్ విజిట్

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో వాసవి జాగృతి క్లబ్ VJF భీమవరం వారి ఫస్ట్ జోన్ ఛైర్మన్ విజిట్ నిర్వహించారు. జోన్ ఛైర్మన్ విజిట్ లో భాగంగా VJF భీమవరం వారు వివిధ సేవా కార్యక్రమాలు చేశారు.ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ ఆర్యన్ గోల్డెన్* VJF నాగసూరి మురళీమోహన్ రావు, జోన్ ఛైర్మన్ ఆర్యన్ VJF ఉప్పల నరసింహ మూర్తి క్లబ్ ఆధ్యక్షులు ఆర్యన్ పరిపాటి శ్రీను, మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.




వాసవి జాగృతి క్లబ్ VJF భీమవరం వారు జోన్ ఛైర్మన్ విజిట్ లో భాగంగా జోన్ ఛైర్మన్ ఆర్యన్ VJF ఉప్పల నరసింహ మూర్తి, నాగలక్ష్మి దంపతులకు దేవాలయం దర్శనం చేయించారు.





వాసవి జాగృతి క్లబ్ VJF భీమవరం వారు సేవా కార్యక్రమంలో భాగంగా గోసేవా కార్యక్రమం నిర్వహించారు.





వాసవి జాగృతి క్లబ్ VJF భీమవరం వారు గుప్పెడు బియ్యం పథకం ద్వారా సేకరించిన 25 కేజిల బియ్యం ఆశ్రమానికి అందజేశారు.





వాసవి జాగృతి క్లబ్ VJF భీమవరం వారు సేవా కార్యక్రమంలో భాగంగా గవర్నమెంట్ స్కూల్ నందు పిల్లలకు స్పోర్ట్స్ కిట్స్ మరియు బిస్కెట్స్ పంపిణీ చేశారు.





వాసవి జాగృతి క్లబ్ VJF భీమవరం వారు దేవాలయ దర్శనం అనంతరం గుడి దగ్గర ఉన్న పెద్దవారికి చెప్పులు పంపిణీ చేశారు.





వాసవి జాగృతి క్లబ్ VJF భీమవరం వారు జోన్ ఛైర్మన్ విజిట్ లో భాగంగా చలివేంద్రం మజ్జిగ పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు.






## లలిత సహస్రనామ పారాయణం

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ V001J చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమర్నాధ్ మరియు డిస్ట్రిక్ట్ V001J లోని ,ఫౌండర్స్ క్లబ్, శ్రీ దుర్గా, శ్రీ లక్ష్మి,శ్రీ ధనలక్ష్మి, శ్రీ వరలక్ష్మి,గ్రేటర్ అజిత్ సింగ్ నగర్,అజిత్ సింగ్ నగర్,పితృదేవోభవ, సౌభాగ్య లక్ష్మి, క్లబ్ ల సమ్మేళనంతో మరకత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం పాయకపురం విజయవాడ నందు భక్తి ప్రవచ్చకురాలు Dr. ఆనంతలక్ష్మి గారి ఆధ్వర్యంలో సామూహిక లలిత సహస్రనామ పారాయణ కార్యక్రమం నిర్వహించారు.








ఈ కార్యక్రమంలో Dr. అనంత లక్ష్మి గారు గురుపూర్ణిమ గురించి చెప్పి అందరిని అలరించారు. అనంతరం అన్ని క్లబ్ ల ఆధ్యక్షులు మరియు సభ్యులు కలిసి నూతన వస్త్రాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమర్నాధ్, ఫస్ట్ లేడి ఆర్యన్ వాణి, కాబినెట్ సెక్రెటరీ ఆర్యన్ అప్పన వెంకట సత్య సాయిబాబు, మరియు క్లబ్ ఆధ్యక్షులు,కార్యదర్శి,కోశాధికారులు మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ అనకాపల్లి జిల్లా గవర్నర్ శ్రీనాధు వెంకట మాధవ, సునీత గార్ల పెళ్లిరోజు వేడుకలు

వాసవి జాగృతి క్లబ్ అనకాపల్లి వారి ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ శ్రీనాధు వెంకట మాధవ, సునీత గార్ల పెళ్ళిరోజు సందర్భంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాబినెట్ ట్రేజరర్ ఆర్యన్ తమ్మన సుబ్రమణ్యం గుప్తా, మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆరు నూతన క్లబ్ లు ప్రారంభించారు.

వెంకన్నపాలెం

లక్ష్మీపురం

జంపిన

వడ్డాది

కింతలి జమ్మాదేవి పేట

నర్సీపట్నం

అను ఆరు నూతన క్లబ్ లు ఏర్పాటు చేశారు.















# Registrations & Permissions







ISO
International
Organization for
Standardization













**All birds find shelter during a rain. But eagle avoids rain by flying above the clouds.**

**Problems are common, but attitude makes the difference.**

**-A.P.J. Abdul Kalam**

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్Dr. తిరివీధి వేణుగోపాల్, వరలక్ష్మి గార్ల పెళ్ళిరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్యన్ *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ వరలక్ష్మి గారి పెళ్ళిరోజు సందర్భంగా వాసవి జాగృతి క్లబ్ జంగారెడ్డిగూడెం వారు పెళ్లి వేడుకను నిర్వహించారు. ఈ వేడుకలో వాసవి జాగృతి క్లబ్ ఆధ్యక్షులు An. దారా శ్రీనివాస్, బచ్చు సాయిరాం, చీమకుర్తి గాయత్రి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.










# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్యన్ వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్, వరలక్ష్మి గారి వివాహ మహోత్సవం సందర్భంగా పలు జిల్లాలో వివిధ క్లబ్ ల సేవా కార్యక్రమాలు.

వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారు సేవా కార్యక్రమంలో భాగంగా పూజ కార్యక్రమాలు,పెద్ద వారికి చేతి కర్రలు మరియు మజ్జిగ పంపిణీ చేశారు.








వాసవి జాగృతి క్లబ్ గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ వారు డఫ్ & డంబ్ స్కూల్ పిల్లలకు ప్లాస్టిక్ బకెట్స్ మరియు మగ్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమర్నాధ్,కాబినెట్ కార్యదర్శి ఆర్యన్ అప్పన వెంకట సత్య సాయిబాబు,కాబినెట్ కోశాధికారి ఆర్యన్ వాకచర్ల ప్రశాంత్ కుమార్ క్లబ్ ఆధ్యక్షుడు మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారు ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్యన్ వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్, వరలక్ష్మి గారి వివాహ మహోత్సవం సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ తొండెపు రాధ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి విజయవాడ వారు సేవా Dr. తిరివీధి వేణుగోపాల్, వరలక్ష్మి గారి పెళ్ళిరోజు సందర్భంగా కోమటి శేషసాయి వృధాశ్రమం లోని 30 మంది మహిళలకు చీరలు, మజ్జిగ పంపిణీ చేశారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మి విజయవాడ వారు గుప్పెడు బియ్యం కార్యక్రమం, బిస్కెట్స్ మరియు మజ్జిగ పంపిణీ చేశారు.





# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి విజయవాడ వారు సేవా కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ సేవా కార్యక్రమంలో భాగంగా గుడిని శుభ్రం,గుప్పెడు బియ్యం కార్యక్రమం,గోసేవా కార్యక్రమం మరియు సబ్జా నీళ్ళు పంపిణీ చేశారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్య లక్ష్మి విజయవాడ వారు గుప్పెడు బియ్యం కార్యక్రమం మరియు మజ్జిగ పంపిణీ చేశారు.






వాసవి జాగృతి క్లబ్ గర్తపురి వారు Dr. తిరివీధి వేణుగోపాల్,వరలక్ష్మి గారి పెళ్ళిరోజు సందర్భంగా మజ్జిగ పంపిణీ చేశారు.





# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

వాసవి జాగృతి క్లబ్ వారాహి దర్శి ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్యన్ వాసవి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్,వరలక్ష్మి గారి పెళ్ళిరోజు సందర్బంగా ప్రభుత్వ ఆసుపత్రి లోని పేషెంట్ లకు బ్రెడ్ & హెల్త్ డ్రింక్ పంపిణీ చేశారు.





వాసవి జాగృతి క్లబ్ చోడవరం వారు ప్రేమ సమాజం నందు 45 మంది పిల్లలకు నోట్ బుక్స్,పెన్స్ పంపిణీ చేశారు.






వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారు Dr. తిరివీధి వేణుగోపాల్,వరలక్ష్మి గారి పెళ్ళిరోజు సందర్బంగా గోసేవా, వేయింగ్ మిషన్, స్వచ్ఛభారత్, మజ్జిగ పంపిణీ,కేక్ కటింగ్ మందులు పంపిణీ,గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమాలు నిర్వహించారు.






## Little Champs 2025

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో VJI little Champs 2025 సమ్మర్ క్లాసెస్ ఏప్రిల్ 23 వ తారీకు న ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ An. వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్, వరలక్ష్మి దంపతుల వివాహ దినోత్సవం సందర్భంగా ప్రారంభించారు.

Zoom ఆన్లైన్ లో ఈ కార్యక్రమాన్ని వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని సర్టిఫైడ్ కోచస్ & ట్రైనర్స్ చిన్నారులకు జీవితంలో ఎదగడానికి అనేక అంశాల పై ప్రతి రోజు గంట పాటు క్లాసెస్ నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో చాలా మంది తల్లిదండ్రులు వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారిని అభినందించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆర్యన్ గోల్డెన్ *VJF నాగసూరి మురళిమోహన్ రావు, ఇంటర్నేషనల్ సెక్రెటరీ ఆర్యన్ VJF నాదేళ్ల శ్రీనివాసులు, ఇంటర్నేషనల్ ట్రెజరర్ ఆర్యన్ 4 *VJF Dr. సుంకు చంద్రశేఖర్ గుప్తా, ఛైర్మన్ ఆఫ్ ట్రైనింగ్స్ ఆర్యన్ తుమ్మల సాయి నాగభూషణం, ICC ఆఫీసర్స్, గవర్నర్స్ పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమానికి కోఆర్డినేటర్ గా ఆర్యన్ నారాయణం తులసి స్వప్న నిర్వహించారు.







Little Champs
DATE:26-4-25
TIME:6 TO 7PM
zoom
REVIVE YOUR LIFE
AN.SWAPNA POTTA
VJI COACH
PSYCHOLOGIST


Little Champs
DATE 27.04.2025
TIME:6.00TO 7.00PM.
zoom
Learning is earning.
An Praveen Grandhi
VJI COACH ,9885352149


Little Champs
DATE:28-4-25
TIME:6PM TO 7PM
zoom
UNPLUG TO POWER UP
AN.RATNASRI RANGA
VJI COACH
PSYCHOLOGIST


Little Champs
DATE:29-4-25
TIME:6PM TO 7PM
zoom
INVENTOR'S ISLAND
AN.SRUTHI THANGUTURU
VJI COACH
PSYCHOLOGIST


Little Champs
DATE:30-4-25
TIME:6PM TO 7PM
zoom
MY COUNTRY MY PRIDE
AN.SADU PRAVEEN KUMAR
VJI COACH


Little Champs
DATE:1-5-25
TIME:6PM TO 7PM
zoom
RIGHT AND BRIGHT
AN.GUNDA NAGA SUPRAJA
VJI COACH


Little Champs
DATE:2-5-25
TIME:6PM TO 7PM
zoom
MASTER YOUR MINUTES
AN.DR.P.VASAVI DEVI
VJI COACH


Vasavi Jagruti International
Little Champs
Date : 3/5/2025
Time : 6Pm
zoom
The Magic Of GRATORY
(GRAT + ORY )
AN THULASI SWAPNA NARAYANAM
MSC PSY , VJI COACH
MUSIC TEACHER
MARKAPUR

## లిటిల్ ఛాంప్స్ లోని చిన్నారులు రాసిన చిట్టి పొట్టి కథలు

### కూరగాయలతో కథ

అనగనగా ఉల్లిపాయంత ఊరిలో ములక్కాడంత ముసలమ్మ ఉండేది. ఆ ముసలమ్మ దగ్గర వంకాయఅంత వజ్రం బంగాళదుంప అంత బంగారం ఉంది. వాటిని బీరకాయంత బీరువాలో దాచింది. దాన్ని దొండకాయంత దొంగోడు చూశాడు. దొండకాయంత దొంగోడు బీరకాయంత బీరువాలోని బంగాళదుంపంత బంగారాన్ని, వంకాయంత వజ్రాన్ని, తీసుకొని ఆనపకాయంత అడవిలోకి పారిపోతాడు. అప్పుడు ములక్కాడంత ముసలమ్మ పొట్లకాయ



అంత పోలీసు కు ఫోన్ చేస్తుంది పొట్లకాయ అంత పోలీసు, కాకరకాయంత కానిస్టేబుల్ ని తీసుకొని జీలకర్రంత జీపులో లవంగ మొగ్గంత లాటిని పట్టుకొని వచ్చి దొండకాయంత దొంగోడి పట్టుకొని జామకాయ అంత జైలులో పెట్టి తాటికాయ అంత తాళం వేశాడు.

### మామిడి చెట్టు, వేప చెట్టు, కొబ్బరి చెట్టు కథ

ఒక రైతు పొలంలో మామిడి, వేప, కొబ్బరి చెట్లు ఉండేవి. ఈ మూడు చెట్లు చాలా స్నేహంగా ఉండేవి. కొన్ని రోజులు గడిసేసరికి వేసవి కాలం వచ్చింది. మామిడి చెట్టుకు కాయలు కాయడం మొదలైనవి.ఆ మామిడికాయల కోసం చాలా జనాలు రావడం మొదలైంది. దాంతో మామిడి చెట్టుకి గర్వం మొదలైంది. మామిడి చెట్టు వేప చెట్టుతో ఇలా అనడం మొదలు పెట్టింది. నా చెట్టు కాయల కోసం చాలామంది వస్తున్నారు. నాకు అసలు ఖాళీ ఉండటం లేదు.కొబ్బరిచెట్టు వలన కూడా చాలా



ఉపయోగాలు ఉన్నాయి అని వేప చెట్టుని హేళన చేయడం మొదలుపెట్టింది. ఇలా కొన్ని రోజులు గడిచిపోయాయి కొన్ని రోజులకు మామిడి చెట్టుకి చీడ పట్టడం మొదలైంది. అప్పుడు రైతు వేపచెట్టు కాయలను నూరి నీటిలో కలిపి మామిడి చెట్టుకి పోసాడు. దాంతో మామిడి చెట్టు చీడ తగ్గి మంచిగా తయారయింది. అప్పుడు మామిడి చెట్టుకి అర్థమైంది ప్రతి దాని వల్ల ఉపయోగం ఉంటుందని ఎవరిని తక్కువగా చేసి మాట్లాడకూడదని తెలుసుకొని మళ్ళీ మామిడి, వేప, కొబ్బరి చెట్టు స్నేహంగా ఉండటం మొదలుపెట్టాయి.

## కథ కంచికి- మనం ఇంటికి

అనగనగా ఒక ఆశ్రమంలో విద్యను అభ్యసించిన నలుగురు విద్యార్థులు తిరిగి అడవిగుండా సొంత ఊరికి వెళ్తున్నారు. దారిలో ఒక చనిపోయిన సింహాన్ని చూసి వారి విద్యను దానిపై ఉపయోగించి బ్రతికించాలని అనుకున్నారు. మొదటి వ్యక్తి ఎముకలను బాగు చేసి జాగ్రత్తగా చెట్టు పైకి ఎక్కినాడు. మిగతా ముగ్గురు మొదటి వ్యక్తి మాట వినకుండా వారి విద్యను ప్రయోగించి సింహం పక్కనే నిల్చున్నారు. అలా కండరాలు బాగుపరిచిన రెండో వ్యక్తిని చర్మం తయారు చేసిన మూడో వ్యక్తిని మరియు ప్రాణం పోసిన నాలుగవ వ్యక్తిని సింహం సంహరించింది. ఆ తర్వాత మొదటి వ్యక్తి ఎంతో బాధతో ఊరు చేరుకున్నాడు. తన మిత్రులు జ్ఞాపకార్థంగా ఒక ఆసుపత్రిని మొదలు పెట్టాడు. అలా ఊరి ప్రజలకు ఎముకుల వ్యాధులకు అద్భుతమైన చికిత్సను అందజేయ సాగాడు. అలాగే తన మిత్రుల యొక్క విద్యను తెలిసినా కొద్ది పాటు వరకు ఉపయోగించి నయం చేసేవాడు.



## స్నేహం విలువ

ఒక అడవిలో మంచి స్నేహితులైన కోడి మరియు కాకి ఉండేవి. ఒకరోజు వేటగాడు అడవికి వచ్చి కోడిపుంజుని చూస్తాడు తెలివిగా కోడిపుంజును పట్టుకొని సంచిలో వేసుకొని ఇంటికి వెళుతూ ఉంటాడు. ఇదంతా చెట్టు మీద నుంచి గమనించిన కాకి కోడిపుంజును ఎలాగైనా కాపాడాలి అనుకుంటుంది వేటగాడు వెళ్లే దారిలో కాకి చనిపోయినట్లు నటిస్తూ ఉంటుంది కాకే చూసిన వేటగాడు సంచిని పక్కన పెట్టి కాకిని చూడటానికి వెళ్తాడు ఇంతలో తప్పించుకోవాలని వెలవలలాడుతున్న కోడి సంచి నుండి పారిపోతుంది అలా కాకి వేటగాడిని మోసం చేసి కోడిపుంజును కాపాడుతుంది.



ఈ కథలోని నీతి :

ఎప్పుడైనా ఆపదలో ఉన్న స్నేహితులను ఆదుకోవాలి.

## ఆకుకూరలు కథ

అనగనగా ఒక అమ్మాయి తన పేరు సీత ఎప్పుడు ఆకుకూరలు తినేది కాదు. ఒకరోజు వాళ్ళ అమ్మ తనని అడవికి తీసుకొని వెళ్ళింది. అక్కడ తను చాలా ఆకుకూరల చెట్లు చూసింది. అప్పుడే సీతకి ఒక చెట్టు మీద గొంగళి పురుగు కనిపించింది.ఆ పురుగు అక్కడ ఉన్న ఆకుకూరలను తిని రంగురంగుల సీతాకోక చిలుక లాగా మారిపోయింది. అది చూసిన సీతకు అర్థమైంది ఆకుకూరలు తినడం వల్ల మనం ఆరోగ్యంగా  ఉంటామని.



## జాగృతి జవాన్

సమాజంలో అందరికీ సేవలందిస్తున్న మన ఆర్యవైశ్య సోదర సోదరీమణులకు ఏదైనా ఇబ్బంది కలిగినచో ఆ కష్ట కాలంలో మీకు సపోర్టుగా ఉండటానికి వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని వాసవి జాగృతి జవాన్లు సిద్ధంగా ఉంటారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము. మన ఆర్యవైశ్య వ్యాపారస్తులకు గాని, మన ఆర్యవైశ్య ఆడపిల్లలకు కానీ ఎవరైనా దౌర్జన్యం చేసి ఏదైనా ఇబ్బంది కలిగినచో మీ దగ్గరలో ఉన్న జాగృతి జవాన్లను సంప్రదించగలరు.

## డిస్ట్రిక్ట్ V001J చార్టర్ గవర్నర్ ఆలమూరి అమర్నాధ్ & వాణి గార్ల పెళ్ళిరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని డిస్ట్రిక్ట్ V001J చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమర్నాధ్ & వాణి గార్ల పెళ్ళిరోజు సందర్భంగా వివిధ క్లబ్ ల సేవా కార్యక్రమాలు.

వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారు పూజ కార్యక్రమం,గోసేవా మరియు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాబినెట్ సెక్రెటరీ ఆర్యన్ అప్పన వెంకట సత్య సాయిబాబు జోన్ చైర్మన్ తెలప్రోలువెంకట లక్ష్మి , శ్రీమతి లలిత, క్లబ్ ప్రెసిడెంట్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారు సేవా కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛ భారత్ లో భాగంగా గోశాల శుభ్రం చేసి గరకు స్తంభం కి పూజా కార్యక్రమం, గో సేవా,మరియు మజ్జిగ పంపిణీ చేశారు.








వాసవి జాగృతి క్లబ్ గ్రేటర్ అజిత్ సింగ్ నగర్ వారు పూజ కార్యక్రమం మరియు గోసేవా కార్యక్రమం నిర్వహించారు.






వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి విజయవాడ వారు చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమర్నాధ్ & వాణి గార్ల పెళ్ళిరోజు సందర్భంగా గోసేవా మరియు మజ్జిగ పంపిణీ చేశారు.








వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్య లక్ష్మి విజయవాడ వారు గవర్నర్ గారి పెళ్లి సందర్భంగా గోసేవా కార్యక్రమం మరియు తాటి ముంజులు పంపిణీ చేశారు.





# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి విజయవాడ వారు చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమర్నాధ్ & వాణి గారి పెళ్ళిరోజు సందర్భంగా గోసేవా మరియు మజ్జిగ పంపిణీ చేశారు.








వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మి విజయవాడ వారు చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమర్నాధ్ & వాణి గార్ల పెళ్ళిరోజు సందర్భంగా గోసేవా కార్యక్రమం నిర్వహించారు.








# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు రూపొందించి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు



గుప్పెడు బియ్యం



పల్లెకు పోదాం ఛలో ఛలో



విందు వినోదం



స్వచ్ఛభారత్




సహకారి (వడ్డీ లేని రుణాలు)




సామూహిక కళ్యాణమస్తు






వాసవి వ్యాపార వికాస్

ట్రైనింగ్స్ & కౌన్సెలింగ్


















## మెరిట్ స్టూడెంట్ కి స్కాలర్షిప్

వాసవి జాగృతి క్లబ్ బనగానపల్లి వారి ఆధ్వర్యంలో మన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ బనగానపల్లె అమ్మాయి గవర్నమెంట్ స్కూల్లో చదువుకుంటూ పదవ తరగతిలో 600 కు గాను 579 మార్కులతో విజయం సాధించినందుకు వాసవి జాగృతి క్లబ్ బనగానపల్లి వారు విద్యార్థినికి చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ICC ఆఫీసర్ ఆర్యన్ గుండా నాగ సుప్రజ, బనగానపల్లి క్లబ్ ఆధ్యక్షులు ఆర్యన్ వేముల లక్ష్మి శోభా దేవి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





## వాసవి జాగృతి క్లబ్ అమలాపురం వారి గోసేవా కార్యక్రమం

వాసవి జాగృతి క్లబ్ అమలాపురం వారి ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ ఫౌండర్ ప్రెసిడెంట్ An. వాసవి జాగృతి*VJF Dr. తిరివీధి వేణుగోపాల్, వరలక్ష్మి గార్ల పెళ్ళిరోజు సందర్భంగా గౌతమి మహర్షి గోశాల నందు గోవులకు దాణ గిన్నెలను అందజేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా ICC ఆఫీసర్ ఆర్యన్ నంబూరి నరేష్, క్లబ్ ఆధ్యక్షులు పసలపూడి సతీష్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.





## అక్షయ తృతీయ ప్రాముఖ్యత



- ఈ రోజునే త్రేతాయుగం ప్రారంభమైనది.
- పరశురాముని జన్మదినం.
- పవిత్ర గంగానది భూమిని తాకిన పర్వదినం.
- శ్రీ కృష్ణుడు తన బాలమిత్రుడైన కుచేలుని కలుసుకున్న దినం.
- వ్యాస మహర్షి "మహా భారతం " ను వినాయకుని సహాయంతో వ్రాయడం మొదలుపెట్టిన రోజు.
- సూర్య భగవానుడు అజ్ఞతవాసములో ఉన్న పాండవులకు "అక్షయపాత్ర "ఇచ్చిన రోజు.
- శివుని ప్రార్థించి కుబేరుడు శ్రీ మహాలక్ష్మితో సమస్త సంపదలకు సంరక్షకునిగా నియమింపబడిన రోజు.
- ఆదిశంకరులు "కనకధారాస్తవం ను చెప్పిన రోజు కూడా ఇదే.
- అన్నపూర్ణా దేవి తన అవతారాన్ని స్వీకరించిన రోజు.
- ద్రౌపదిని శ్రీ కృష్ణుడు దుశ్శాసనుని బారినుండి కాపాడిన రోజు.

## పిల్లలకు మన సంప్రదాయాలు, భక్తిమార్గం ఎలా నేర్పాలి

- ప్రతి రోజు దేవుడికి నమస్కారం చేయమని మెల్లగా అలవాటు చేయాలి.
- పడుకునే ముందు ఒక శ్లోకం లేదా మన పురాణాలు నేర్పించండి.



- పండుగల ప్రత్యేకత, ఆచారాల వెనుక ఉన్న అర్థం చిన్నగా చెప్పాలి.
- చిన్న వయసులోనే శివుడు, రాముడు, కృష్ణుడు, హనుమ లాంటివారి గురించి కథలు చెప్పి వారిని ఇన్స్పిరేషన్ గా చేయాలి.
- ఇంట్లో పూజ జరుగుతున్నప్పుడు పిల్లల్ని చుట్టూ ఉండేలా చేయాలి.
- చిన్న పూజా పనుల్లో సహాయం చేయమని అడగాలి.
- భక్తితో కూడిన డ్రాయింగ్స్, క్విజ్ పిల్లలతో చేయాలి.
- సంప్రదాయ వస్త్రధారణ పండుగల సందర్భంగా వారికి ప్రాముఖ్యత చెప్పాలి, పెద్దవారిని గౌరవించడమూ, ఆశీర్వాదం తీసుకోవడమూ భగవద్భక్తిలో భాగమని చెప్పాలి.
- దేవుడంటే భయం కాదు, ప్రేమ అని అర్థం అయ్యేలా చెప్పాలి.

## వాసవి జాగృతి క్లబ్ వారాహి దర్శి వారి సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అంతర్జాతీయ అధ్యక్షులు వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి ఆదేశాల మేరకు వేసవి కాలంలో ఏప్రిల్ 1వ తారీకు నుంచి పలు జిల్లాలో చలివేంద్రాలు మజ్జిగ పంపిణీ అన్ని క్లబ్ లు ప్రారంభించాయి.





మెయిన్ బజార్ నందు 300 మందికి మజ్జిగ పంపిణీ చేశారు.





శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం దగ్గర సాధువులకు అల్పాహారం ఇవ్వడం జరిగింది.





గవర్నమెంట్ స్కూల్ నందు బిస్కెట్స్ పంపిణీ చేశారు.

## వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారు బ్రహ్మోత్సవాలు సందర్భంగా పట్టు వస్త్రాలు సమర్పణ

వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధ గారి ఆధ్వర్యంలో క్లబ్ కార్యదర్శి ఆర్యన్ ఊటుకూరి మాలతి గారు ముత్యాలంపాడు శ్రీ సీతాలక్ష్మణ హనుమత్సమేత శ్రీ పట్టాభిరామచంద్రస్వామి 19వ వార్షికబ్రహ్మోత్సవముల సందర్భంగా అమ్మవారికి 25,000/-రూపాయల పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుడుగుంట్ల వెంకట శివనాగ దుర్గా భవాని మరియు శ్రీనివాసరావు గారు పాల్గొన్నారు.





## వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మి విజయవాడ వారి అమ్మవారి పొంగల్లు సమర్పణ

వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మి విజయవాడ ప్రెసిడెంట్ ఆర్యన్ టంగుటూరి నాగలక్ష్మి గారి ఆద్వర్యంలో 108 మహిళల చేత అమ్మవారికి పొంగలి చేయించారు. ఈ కార్యక్రమంలో శ్రీ లక్ష్మి క్లబ్ తరుపున 22 కేజీల బెల్లం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఆధ్యక్షులు ఆర్యన్ టంగుటూరి నాగలక్ష్మి మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.






## పహల్గాం దాడులలో మరణించిన వారికి నివాళులు అర్పించిన వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సభ్యులు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో కాశ్మీర్ లోని పహల్గాంలో హిందువులపై జరిగిన దాడికి నిరసనగా పలు జిల్లాలో వివిధ క్లబ్ లు కొవ్వొత్తుల ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు.






వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు





వాసవి జాగృతి క్లబ్ బనగానపల్లి




వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి విజయవాడ




వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

## వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారి చలివేంద్రాలు మరియు సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అంతర్జాతీయ అధ్యక్షులు వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి ఆదేశాల మేరకు వేసవి కాలంలో ఏప్రిల్ 1వ తారీకు నుంచి పలు జిల్లాలో చలివేంద్రాలు మజ్జిగ పంపిణీ అన్ని క్లబ్ లు ప్రారంభించాయి.



















# వాసవి జాగృతి ఇంటర్నేషనల్































రూప్ సింగార్
Specialist in : Stationery, Fashion, Jewellery, Gift Articles, Toys & Bangles
వెరైటీ సెంటర్


రూప్ సింగార్
Specialist in : Stationery, Fashion, Jewellery, Gift Articles, Toys & Bangles
వెరైటీ సెంటర్














VASAVI JAGRUTI CLUB


VASAVI JAGRUTI CLUB





## వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి

## చలివేంద్రాలు మరియు సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అంతర్జాతీయ అధ్యక్షులు వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి ఆదేశాల మేరకు వేసవి కాలంలో ఏప్రిల్ 1వ తారీకు నుంచి పలు జిల్లాలో చలివేంద్రాలు మరియు మజ్జిగ పంపిణీ అన్ని క్లబ్ లు ప్రారంభించారు.





















# వాసవి జాగృతి ఇంటర్నేషనల్














# వాసవి జాగృతి ఇంటర్నేషనల్



















## వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి విజయవాడ వారి చలివేంద్రం సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అంతర్జాతీయ అధ్యక్షులు వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి ఆదేశాల మేరకు వేసవి కాలంలో ఏప్రిల్ 1వ తారీకు నుంచి పలు జిల్లాలో చలివేంద్రాలు మజ్జిగ పంపిణీ అన్ని క్లబ్ లు ప్రారంభించాయి.

























VASAVI JAGRUTI CLUB



VASAVI JAGRUTI CLUB

















54








# వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మి విజయవాడ వారి చలివేంద్రాలు మరియు సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అంతర్జాతీయ అధ్యక్షులు వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి ఆదేశాల మేరకు వేసవి కాలంలో ఏప్రిల్ 1వ తారీకునుంచి పలు జిల్లాలో చలివేంద్రాలు మజ్జిగ పంపిణీ అన్ని క్లబ్ లు ప్రారంభించారు.

























VASAVI JAGRUTI CLUB
LAKSHMI VIJAYAW




JAGRUTI CLUB
SRI LAKSHMI VIJAYADA












VASAVI JAGRUTI CL


JAGRUTI CLUB
LAKSHMI VIJAYAWADA








VASAVI JAGRUTI CLUB



















## వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి విజయవాడ వారి

## చలివేంద్రాలు మరియు సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అంతర్జాతీయ అధ్యక్షులు వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి ఆదేశాల మేరకు వేసవి కాలంలో ఏప్రిల్ 1వ తారీకు నుంచి పలు జిల్లాలో చలివేంద్రాలు మజ్జిగ పంపిణీ అన్ని క్లబ్ లు ప్రారంభించారు.
















SRI VARALAKSHMI


















VASAVI JAGRUTI CLUB
SRI VARALAKSHMI






VASAVI JAGRUTI CLUB

## వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్య లక్ష్మీ విజయవాడ వారి
## చలివేంద్రాలు మరియు సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అంతర్జాతీయ అధ్యక్షులు వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి ఆదేశాల మేరకు వేసవి కాలంలో ఏప్రిల్ 1వ తారీకు నుంచి పలు జిల్లాలో చలివేంద్రాలు మజ్జిగ పంపిణీ అన్ని క్లబ్ లు ప్రారంభించారు.

















SRI SOWBHAGYALAKSHMI
VIJAYAWADA




VASAVI JAGRUTI CLUB

VASAVI JAGRUTI CLUB
SRI SOWBHAGYALAKSHMI
VIJAYAWADA








VASAVI JAGRUTI CLUB












## వాసవి జాగృతి క్లబ్ గర్తపురి వారి చలివేంద్రం

## సేవా కార్యక్రమాలు

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అంతర్జాతీయ అధ్యక్షులు వాసవి జాగృతి *VJF Dr. తిరివీధి వేణుగోపాల్ గారి ఆదేశాల మేరకు వేసవి కాలంలో ఏప్రిల్ 1వ తారీకు నుంచి పలు జిల్లాలో చలివేంద్రాలు మజ్జిగ పంపిణీ అన్ని క్లబ్ లు ప్రారంభించాయి.












ఫ్యాన్సీ కన్వెన్షన్ A/C




ఫ్యాన్సీ కన్వెన్షన్


ఫ్యాన్సీ కన్వెన్షన్ (A/C) వద్ద
17వ రోజు మజ్జిగ పంపిణీ
కార్యక్రమమునకు సహకరించినవారు
పుట్టినరోజు సందర్భముగా
ది. 22-04-2025 మంగళవారము
మధ్యాహ్నం 12-00 గంటలకు




ఫ్యాన్సీ కన్వెన్షన్ (A/C) వద్ద
18వ రోజు మజ్జిగ పంపిణీ
కార్యక్రమమునకు సహకరించినవారు
ఆర్యన్ వాసవి జాగృతి*VJF
డా॥ తిరివీధి వేణుగోపాల్
వ్యవస్థాపక అధ్యక్షులు : వాసవి జాగృతి ఇంటర్నేషనల్
ధ॥ప॥ ఆర్యన్ వరలక్ష్మి గార్ల
వివాహ వార్షికోత్సవం సందర్భముగా
సహకరించినవారు
వాసవి జాగృతి క్లబ్ గర్తపురి
ది. 23-04-2025 బుధవారము
మధ్యాహ్నం 12-00 గంటలకు




ఫ్యాన్సీ కన్వెన్షన్ (A/C) వద్ద
19వ రోజు మజ్జిగ పంపిణీ
కార్యక్రమమునకు సహకరించినవారు
ది. 24-04-2025 గురువారము
మధ్యాహ్నం 12-00 గంటలకు


ఫ్యాన్సీ కన్వెన్షన్




ఫ్యాన్సీ కన్వెన్షన్ (A/C) వద్ద
25వ రోజు మజ్జిగ పంపిణీ
కార్యక్రమమునకు సహకరించినవారు
శ్రీ వక్కలగడ్డ కాశీ విశ్వేశ్వరరావు
ధ॥ప॥ లక్ష్మి రంగనాయకమ్మ గార్లు
శ్రీ కందగట్ల రామ నరసింహారావు
ధ॥ప॥ కుమారి గార్లు
ది. 30-04-2025 బుధవారము
మధ్యాహ్నం 12-00 గంటలకు



## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి విదేశీ యాత్ర





వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు, నాయకత్వ లక్షణాల కార్యక్రమాలు, వ్యాపార అభివృద్ధి కార్యక్రమాలు గడిచినటువంటి తొమ్మిది నెలల కాలంలో అత్యంత అద్భుతంగా, ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించి అందరి మన్ననలు పొందామని భావిస్తున్నాము. ఈ కార్యక్రమాల్లో భాగంగా మన సంస్థ ఆశయాల్లో ముఖ్యమైనది స్నేహం. స్నేహపూర్వక మైనటువంటి వాతావరణాన్ని కల్పించాలనే సదుద్దేశంతో అనేక కార్యక్రమాలు సంస్థలో రూపకల్పన చేయడం జరిగింది. ఈ స్నేహాన్ని పెంపొందించుకునే కార్యక్రమంలో భాగంగా ఆహ్లాదకరమైన విదేశీ యాత్ర కార్యక్రమాన్ని డిజైన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గత అక్టోబర్లో నాలుగు రోజులు పాటు మలేషియా యాత్రను 56 మంది సభ్యులతో చక్కటి ప్లానింగ్ తో అన్ని సౌకర్యాలు కల్పిస్తూ విదేశీ యాత్రను దిగ్విజయం చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా జూన్ 4వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఐదు రోజులు పాటు థాయిలాండ్ విదేశీ యాత్రను చక్కటి ప్లానింగ్ తో డిజైన్ చేయడం జరిగింది. ఈ విదేశీ యాత్రలో తప్పనిసరిగా భార్యాభర్తలిద్దరూ పాల్గొనేలా చేస్తూ వారి వైవాహిక జీవితంలో ఈ విదేశీ యాత్ర ఒక మరుపురాని జ్ఞాపకంగా మిగిలిపోవాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేయడం జరిగింది. చాలామందికి విదేశాలకు వెళ్లాలి అక్కడ ఎంజాయ్ చేయాలని ఉంటుంది కానీ భాషా సమస్య వల్ల కానీ అక్కడ ఎలా వసతులు ఏర్పాటు చేసుకోవాలి అనే ఆలోచన లేక డబ్బు ఉన్నా సరే వెళ్లలేనటువంటి పరిస్థితిలో చాలామంది సభ్యులు ఉంటారు. ఇలా గ్రూపుగా అందరం కలిసి వెళ్లడం వలన ఈ సమస్యను అధిగమించి అందరూ చక్కటి స్నేహపూర్వకమైనటువంటి వాతావరణంలోఒక విదేశీ యాత్రకు వెళ్లి వచ్చాము అన్న సంతృప్తితో ఉండడానికి అవకాశం ఉన్న ఈ థాయిలాండ్ పరిమిత రిజిస్ట్రేషన్ లతో నిర్వహిస్తున్న ఈ విదేశీ యాత్రకు ప్రతి సభ్యులు కుటుంబంతో కలిసి రావాలని మనస్పూర్తిగా ఆహ్వానిస్తున్నాను.

## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో పలు జిల్లాలో గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమం

వాసవి జాగృతి క్లబ్ నవనంది,పొట్టి శ్రీరాములు వారి ఆధ్వర్యంలో కాళికాంబ దేవస్థానం నందు గుప్పెడు బియ్యం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చార్టర్ గవర్నర్ ఆర్యన్ బింగుమల్ల శ్యామ్ సుందర్ గుప్తా, కాబినెట్ సెక్రెటరీ ఆర్యన్ మల్లిపెద్ది నాగరాజు మరియు 60 మంది క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.






వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారు అమ్మవారి కళ్యాణం నిర్వహించుకున్న సందర్భంగా ఆలయ నిర్వహకురాలికి 10 కేజిల బియ్యం అందజేసారు. శ్రీ దుర్గా క్లబ్ వారు 08-04-25 భక్తి కిట్టి లో భాగంగా క్లబ్ సభ్యులతో కలిసి 10 కేజిల సేకరించారు.కిట్టి సభ్యులు కలిసి 26కేజిల బియ్యం శ్రీరామనవమి మండపంలో అన్నదాన నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఆర్యన్ తేలప్రోలు వెంకట లక్ష్మీ గారు పాల్గొన్నారు.








వాసవి జాగృతి క్లబ్ బనగానపల్లి వారు క్లబ్ సభ్యులతో కలిసి గుప్పెడు బియ్యం ద్వారా సేకరించిన బియ్యం అనాధాశ్రమం వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ICC ఆఫీసర్ ఆర్యన్ గుండా నాగ సుప్రజ, క్లబ్ అధ్యక్షులు వేముల శోభా దేవి, సెక్రెటరీ నూకల శ్రీనివాసులు,ట్రేజరర్ ప్రసన్న మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.







వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మీ విజయవాడ వారు క్లబ్ సభ్యుల సహకారంతో గుప్పెడు బియ్యం పథకం ద్వారా సేకరించిన బియ్యం ఒక మహిళకు అందజేశారు. భక్తి కిట్టి ద్వారా క్లబ్ సభ్యులతో కలిసి బియ్యం సేకరించారు.







వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి విజయవాడ  క్లబ్ వారు క్లబ్ సభ్యులతో కలిసి గుప్పెడు బియ్యం కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన బియ్యం ఆశ్రమం కి అందజేశారు.





## వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారి సేవా కార్యక్రమం

వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారు 30-04-2025 న కళ్యాణమస్తులో భాగంగా ఆర్యన్ అప్పనవెంకట సత్య సాయిబాబు శ్రీ మతి మధుర వాణి గారి సహకారంతో వధువు భావన లక్ష్మి కూసుమాంజలి వరుడు వెంకట సాయి శరత్ బాబు ల వివాహం సందర్భంగా బంగారు మంగళసూత్రం,మెట్టెలు, పట్టుచీర, పసుపు, కుంకుమ, నల్లపూసలు వస్తువులు కాబోయే పెళ్లికూతురు కి ఇవ్వడం జరిగింది.







ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా జిల్లా చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమర్నాధ్, ఫస్ట్ లేడి ఆలమూరి వాణి డిప్యూటీ గవర్నర్ ఆర్యన్ వనమా విశ్వేశ్వర రావు, కాబినెట్ కోశాధికారి ఆర్యన్ వాకచర్ల ప్రశాంత్ మరియు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.







## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్ర

భజే శ్రీ వాసవి దేవి బ్రహ్మ విష్ణు శివాత్మికం. పరాశక్తిం, జగర్ధాత్రియం కన్యకా పరమేశ్వరి నమస్తే వాసవి దేవి, నమస్తే విశ్వపావని, నమస్తే ప్రశంభత్యై, శ్రీ మాత్రే నమోనమ:

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పురాణ గాథ విన్నవారికి, చదివినవారికి సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌఖ్యాలు లభిస్తాయి. వైశ్యుల ఆరాధ్య దైవంగా వెలుగొందిన శ్రీ వాసవి అమ్మవారి యెక్క జీవిత చరిత్ర ఒక పురాణ గాథే కాదు ఆత్మరక్షణకై అగ్ని ప్రవేశం చేసి, విశ్వరూపం చూపి, తనను మోహించిన రాజు తన శాపంతో తలపగిలి చనిపోయేటట్లు చేసిన మహిమా ప్రథాయిని.



భారతావనిలోని నైమిశారిణ్యంలో మునులు యాగాలు చేస్తుండగా ఒక రోజు తపోసంపన్నుడైన శౌనిక మహర్షి అక్కడకు విచ్చేసారు. శౌనిక మహర్షి రాకకు మునులు ఆనందపడి వారిని సగౌరవంగా పూజించి వారిని ఈ విధంగా అడిగారు " ఓ మునీశ్వరా తమ చక్కని వాక్కులతో అష్టాదశ పురాణాలు గురించి తెలుసుకుని పుణ్యులమైతిమి. ఇపుడు వైశ్య ధర్మాలను, వారి జన్మ వృత్తాంతాలను తెలుసుకోవాలనుకుంటున్నాము. కావున మాకు మీరు తెలియచేయమని " కోరారు. మునుల ప్రార్ధనను మన్నించి ఇలా చెప్పసాగారు " ఓ బ్రహ్మ కుమారులారా, మీరు శివానుగ్రహంతో, స్నేహ సంపత్తితో భూలోకంలో చిరకాలం వర్ధిల్లండి " అని దీవించారు. బ్రహ్మదేవుని కోరికపై భూమిని చేరిన వైశ్య పుత్రులు నిరహంకారులై, నిశ్చల హృదయులై, శివ సాన్నిత్యం కోరి ప్రకృతిని తలుచుకొని శివుని ప్రసన్నం గావించుకున్నారు. ఆ వైశ్య పుత్రులు కోరినట్లుగానే శివుడు వారిని వెంట తీసుకుని కైలాసాన్ని ప్రవేశించారు. కైలాసవాసులై, నిష్టాగరిష్టులై శివ పూజలో వెలుగొందుతున్న సమయాన ఒక విచిత్ర సంఘటన జరిగింది. కైలాసంలో నివశిస్తున్న వైశ్య మునులలో శంభు శ్రేష్ఠి అనే వైశ్యరత్నానికి మణివలే వెలిగే ఒక పుత్రిక కలదు. అమె పేరు దేవకి. అందాల ఆ కన్యకా మణి గుణము, అందము, భక్తి అన్నింటిలో సాటిలేనిదిగా అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఒకనాడు శివసేవకై దేవకి బయలు దేరగా మార్గమధ్యంలో చిత్రకంఠుడు అనే గంధర్వుడు అమె అందాన్ని చూచి, ఆ కన్యను పెండ్లాడతానని అమె తండ్రి శంభుశ్రేష్ఠిని కోరాడు. మధ్యంతరుడు ఎంతగొప్పవాడైననూ కన్యను ఇచ్చుట పాపము. గంధర్వుడవైన నీతో వైశ్య పుత్రికకు కళ్యాణమా! కోరతగదు నీ ఉద్ధేశ్యం మార్చుకోమని పలికాడు.

శంభుశ్రేష్ఠి మాటలు ఆ గంధర్వునకు ఆగ్రహం కలిగించాయి. అంతట యుక్తాయుక్తాలు

మరిచి నా కోరిక మన్నించక విరహాగ్నిలో నన్ను మ్రగ్గునట్లుగా చేసిన మీరు భూలోక వాసులు అగుదురు గాక మరియు ఆ కన్యక మూలముగా మీరు అగ్నికి ఆహుతులై మసి అగుదురు గాక అంటూ వారిని శపించాడు. ఆ శాపం విన్న శంభుశ్రేష్ఠి కామాంధుడవై ఆలోచనారహితుడవై శపించిన నీవు భూలోకంలో జన్మించి మా కుల కన్యనుగాంచి, విరహాగ్నిని పొంది ఆమె శాపంతో తల పగిలి చనిపోదువుగాక అని చిత్రకంఠుని శపించాడు.

అనంతరం కైలాసంలో పరమశివుడు పార్వతిని పెండ్లాడి వేడుకలు చేసుకుంటూ ఉండగా దేవతలు, సభకు విచ్చేసిన ప్రముఖులు అందరూ అమూల్యమైన కానుకలు తేగా, భూలోక వాసులు మాత్రం ఏమి తీసుకురాలేదు. దానికి కారణం తెలుపమని పరమేశ్వరుడు కుభేరుని ప్రశ్నించగా అపుడు కుభేరుడు పరమేశ్వరా తారకాసురుని ఉపద్రవం వలన భూలోక వాసులు కష్టాల్లో ఉన్నారు. ముఖ్యంగా వాణిజ్యం వృత్తిగా గల వైశ్యపుంగవులు తపస్సు చేసి మీ కృపచే కైలాసం చేరుకోవడం వలన భూలోకంలో వాణిజ్యాలు, పుణ్య కార్యాలు తగ్గి నిరుపేదలై ఉన్నారు అని చెప్పాడు. అపుడు దేవదేవుడు, పార్వతిదేవి ఆలోచించి వైశ్యపుంగవులు తిరిగి భూలోకంలో నివశించే ఏర్పాటు చేయమని కుభేరుని కోరారు. వెంటనే పరమశివుడు వైశ్య ప్రముఖులను పిలిపించి ఓ వైశ్య ప్రముఖులారా! భూలోకంలో అష్టైశ్వర్యాలు, దేశ సౌభాగ్యాలు శోభిల్లటానికి మీరు తిరిగి భూలోకానికి వెళ్ళవలసి ఉన్నదని చెప్పారు. అంత శివుని ఆనతి విన్న ఆ వైశ్య పుంగవులు పరమేశ్వరా మేము చేసిన పాపము ఏమిటి? నీ పాద సేవకై కైలాసాన్ని చేరిన మమ్మల్ని వెళ్ళిపోమ్మని ఆజ్ఞాపించుట ఏలా? మమ్మల్ని కరుణించండి అంటూ ప్రార్థించారు.

అపుడు ఆ పరమేశ్వరుడు మీరు పెనుగొండలో 714 గోత్రములు గల వైశ్యులుగా అష్టైశ్వర్యాలతో, భోగభాగ్యాలతో, సిరిసంపదలతో వెలుగొందునట్టుగా, మరో కైలాసమా అన్నట్టుగా ఏర్పరిచి అక్కడ నివశించి ధన్యులుకండి అని దీవించారు. అలా పెనుగొండలో వైశ్యులు 714 గోత్రాలతో ఆనందంగా ఉన్న సమయంలో పెండ్లికుల గోత్రంలో జన్మించిన సకల గుణ సంపన్నుడైనట్టి కుసుమశ్రేష్ఠి, ఆయన భార్య పతివ్రతా శిరోమణియగు కుసుమాంబ దంపతులు సంతానములేక



చింతిస్తూ ఉన్నారు. ఒకరోజు ఆ దంపతులు వారి కుల గురువైన భాస్కరాచార్యులు వారిని వారి ఇంటికి ఆహ్వానించి సగౌరవంగా ఆదరించి, పూజించి వారికి సంతానం కలిగే మార్గం చూపమని ప్రార్థించారు. అంత భాస్కరాచార్యులు వారితో మీరు విచారించవలసిన పనిలేదు. సాక్షాత్తు ఆ జగదీశ్వరియే మీ ఇంట జన్మిస్తుంది కాని శ్రీమన్నారాయణుని పుత్రునిగా పొందదానికి దశరధ మహారాజు పుత్రకామేష్టి యాగం చేసారు. కావున మీరు కూడా అట్టి యాగం చేసిన మీ కోరిక

ఫలిస్తుంది అని చెప్పారు. భాస్కరాచార్యులు తెలిపినట్లుగా కుసుమశ్రేష్ఠి తన భార్య కుసుమాంబతో కలిసి ఒక సుముహూర్తాన పుత్రకామేష్ఠి యాగాన్ని చేసారు. వారి భక్తి శ్రద్ధలకు ముగ్ధుడై అగ్ని



దేవుడు ప్రత్యక్షమై వారికి సంతాన ప్రాప్తికై పాయసం ఇచ్చారు. పాయసం తీసుకున్న ఆ దంపతులకు క్రీస్తుపూర్వం 2617 సంవత్సరం వైశాఖ మాసం శుద్ధ దశమి శుక్రవారం పునర్వసు నక్షత్రాన వారికి ఒక పుత్రిక, ఒక పుత్రుడు జన్మించారు. సర్వాభరణ



భూషితయై, కోటి కాంతుల ప్రకాశంతో వెలుగొందు తున్న ఆ పుత్రికను చూసి వారు సాక్ష్యాత్తు జగదీశ్వరి తమ ఇంట జన్మించిందని అనేక పూజలు చేసారు. 11వ రోజున వారివురికి నామకరణం జరిపించారు. భాస్కరా చార్యులు వారు వారి జన్మ జాతక చక్రాన్ని, జన్మ నక్ష త్రాన్ని చూసి బాలునకు విరూపాక్ష శ్రేష్ఠి అని, బాలికకు వాసవాంబి అని పేరు పెట్టారు. దినదిన ప్రవర్ధమానమై వారు పెరుగుతున్నారు. వాసవి ముద్దుల గుమ్మగా, అంద చందాల యువరాణిగా, చూపులకు కనుల పర్వంగా ఎదిగింది.



కుసుమ శ్రేష్ఠి వాసవాంబికకు వివాహము చెయాలని తగిన వరునికై వెతుకుతున్న సమయంలో ఒకనాడు మహేంద్రవరం రాజధానిగా పాలిస్తున్న చంద్రవంశపు రాజైన విష్ణువర్ధనుడు దిగ్విజయ



యాత్రను సాగించి తిరుగు ప్రయాణంలో పెనుగొండ సమీపంలో ఉన్న ఒక ఉద్యాన వనంలో బస చేశాడు. ద్వితీయ స్వర్గంలా కనిపిస్తున్న ఆ పట్టణం గురించి విని చూడవలెనని ఆతృత పడ్డాడు. అది తెలుసుకున్న పెనుగొండలో ప్రముఖులైన వైశ్యులు రాజుకు అమూల్యమైన బహుమతులు ఇచ్చి తమ పట్టణాన్ని దర్శించి, తమ ఆతిధ్యాన్ని స్వీకరించమని కోరారు. మహారాజు విష్ణువర్ధనుడు ఆనందంతో తన పరివారంతో బయలుదేరి మొదట నగరేశ్వర స్వామిని దర్శించి, తీర్థ ప్రసాదాలు స్వీకరించి నగర దర్శనానికి సాగారు. విష్ణువర్ధన మహారాజుని చూడాలని ప్రజలు వీధలు యందు బారులు తీరి నిలబడి ఉన్నారు. క్రమంగా రాజు గారు కుసుమశ్రేష్ఠి నివసించే వీధిలోనికి ప్రవేశించారు. ఆ సాయంసమయంలో వాసవాంబ నగరేశ్వర స్వామి దర్శనానికి చెలికత్తెలతో దేవాలయానికి బయలుదేరింది. అపురూప లావణ్య సౌందర్యంతో మెరుపుతీగలా సాగిన

ఆ కన్యక రూపం విష్ణువర్ధనుడు సమ్మోహితుడను చేసింది. అప్సరసల అందాన్ని తలదన్నే ఆ మంగళ స్వరూపిణి ఎవరు వివాహితయా..లేక కన్యక అంటూ అక్కడ ఉన్న వైశ్య పుత్రులను అడిగాడు. వారు రాజుగారి ఆంతర్యం కనుక్కొని కొంచెం భయంతో సమాధానం తెలుపుతూ, ఆమె సాక్షాత్తు ఆ జగదీశ్వరి వర పుత్రిక వాసవి అంటూ ఆ కన్యక జన్మవృత్తాంతం తెలియచేసారు. విష్ణువర్ధనుని హృదయ ఫలకంపై ఆమె రూపం చెదరటం లేదు. ఆమెను మోహించిన వాడై ఆ కన్యకను పొందాలనే నిశ్చయంతో ఉన్నాడు. రాజు గారి అభిష్టాన్ని గమనించిన వారి మంత్రి విజయసింహుడు వియ్యంతోనైనా, కయ్యంతోనైనా సరే మహారాజా ఆ కన్యతో మీకు పెండ్లి ఏర్పాట్లు కావిస్తానని



పలికాడు. మరునాడు కుసుమశ్రేష్ఠిని పిలిపించి రాజు గారి కోరికను వినిపించాడు. అపుడు మా వారి సమ్మతం, కన్యక అంగీకారం తెలుసుకుని మీకు తెలియచేస్తానని బదులు పలికాడు. అదేవిధంగా కుసుమశ్రేష్ఠి తన బంధువులను, ప్రముఖులను సమావేశపరచి కర్తవ్యం తెలియచేయమని అడిగాడు. వారిలో కొంతమంది మహారాజు అల్లుడుగా దొరకడం అదృష్టమని అంటే, విజ్ఞులైన మరి కొందరు రాజు గారి కోరిక తగదని, అన్యకులస్తుడు ఎంత గొప్పవాడైనా కన్యకను ఇచ్చుట మంచిది కాదని తీర్మానించారు. కానీ సైన్యసమేతంగా ఉన్న రాజు నుండి ప్రమాదం ఎదుర్కొనడానికి ఉపాయం అలోచించి త్వరలో మా యొక్క అభిప్రాయాన్ని తెలియచేస్తామని తెలిపారు.

విష్ణువర్ధన మహారాజు రాజధానికి చేరుకున్న మరునాడు వైశ్యులందరూ వారి కుల గురువైన



భాస్కరాచార్యులను కలిసి వారి సలహా మేరకు ఒక మహాసభ జరుపుకుని పరిస్థితిని చెప్పుకున్నారు. 612 గోత్రికులు రాజు కోరికను మన్నించినా పర్లేదు అని అన్నారు. కాని 102 గోత్రికులు వర్ణ సంకరణానికి ఒప్పుకోలేదు. ధర్మాన్ని కాపాడుకోవడానికి రాజు గారికి కన్యను ఇవ్వడం కుదరదని భాస్కరాచార్యులు రాజుగారికి రాయభారం పంపారు. కామమనస్కుడై,



వికల హృదయుడై ఉన్న రాజు ఏది ఏమైననూ కన్యక నా భార్య కావలసినదే నా కోరికను ఆపడం మీ వల్ల కాదు అని బెదిరించారు. రాజు గారి నుండి రాబోయే ఆపదకు భయపడి 612 గోత్రాలవారు కన్యకను రాజుగారికి ఇచ్చి వివాహం చేసి ప్రాణాలు కాపాడుకుందాం అని పలికారు. అపుడు భాస్కరాచార్యుల వారు వాసవి కన్యక జన్మ వృత్తాంతము

తెలిపి, కుల ధర్మాన్ని నిలబెట్టడానికై వాసవితో పాటు మీరు కూడా అగ్ని ప్రవేశం చేయాలని



కోరారు. వారు వాసవిని అభిప్రాయం కోరగా మూర్ఖుడైన, కామమోహితుడైన మహారాజు కోరికను మన్నించను. పెద్దలు అనుమతిస్తే అగ్నిప్రవేశం చేస్తానని పలుకుచూ, అగ్ని ప్రవేశానికి జంకుతున్న 612 గోత్రాలవారిని ఊరు విడిచి వెళ్ళమని ఆజ్ఞాపించింది. నాతో పాటు అగ్నిప్రవేశం చేస్తున్న ఈ 102 గోత్రాల వారు మోక్షం పొందుతారని కూడా పలికింది. దు:ఖ భారంతో ఉన్న వారికి తన విశ్వరూపం దర్శింపచేసింది. ఎన్నో బోధనలు చేసింది. ఏడు పగళ్ళు, ఏడు రాత్రులు తన దివ్య దర్శనం తో పాటు ఉపదేశాలను బోధించింది. ఆపై 103 అగ్ని



గుండాలు సిద్ధం చేయబడ్డాయి. కడసారిగా అందరూ నగరేశ్వర స్వామిని ప్రార్థించుకున్నారు. వాసవి అగ్ని ప్రవేశం చేయబోతూ ఎవరి మూలంగా ఈ 102 గోత్రిల వారు నాతో అగ్నికి ఆహుతి అవుతున్నారో ఆ మూలకారకుడు ఈ వార్త విన్నంటనే తలపగిలి చనిపోవుగాక అని శపించింది.



అంతేకాక ఈ 102 గోత్రాలవారు ఆర్యవైశ్యులై సిరిసంపదలతో తులతూగుతూ వర్ధిల్లితూ చరితార్థులవుతారని దీవెనలు ఇచ్చింది. కన్నులు కన్నీరు నిండగా ధర్మరక్షణార్థియై క్రీస్తుపూర్వం 2628వ సంవత్సరం మాఘశుద్ధ విదియ నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అగ్నిగుండంలో ప్రవేశించింది. ఆ సమయంలో శంకరుడు ప్రత్యక్షమై ఆమెను తన తొడపై కూర్చుండబెట్టికుని అగ్నిగుండం మధ్యలో ప్రకాశిస్తూ కనిపించారు. కన్యగా నిలిచి ధర్మ సంస్థాపనార్థం అగ్ని దీప్తియై వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి చరిత్ర పుణ్యప్రదమైనది.





వ్యాసకర్త : An.VJF* తిరివీధి వరలక్ష్మి